


# మనం

చిత్తూరు । తిరుపతి

బుధవారం 25 మార్చి 2026

4 పేజీలు





# ప్రజల ఆశీస్సులే సీఎం చంద్రబాబుకు శ్రీరామరక్ష

- అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం ఓ ప్రయోగశాల
- విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి
- సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం
- ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి
- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పర్యటన ప్రారంభం



కుప్పం, మార్చి 24 మనం న్యూస్: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, ప్రజలకు సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా ముందుగా కుప్పం నియోజకవర్గం నుంచే ముఖ్యమంత్రి మొదలుపెడతారని అన్నారు. సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని, వారు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. మహిళల ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని, వాటిని అందిపుచ్చుకుని వారంతా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజు మంకలదొడ్డి, సింగారపురం, మోట్లచెను, కూసురు గ్రామాల్లో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు.

### కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటాం

ముందుగా కుప్పం నియోజకవర్గం మంకలదొడ్డి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని కాళికా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ...కుప్పం నియోజకవర్గ ప్రజలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఇక్కడి ప్రజలు మమ్మల్ని ఎంతో ఆదరించారు. చంద్రబాబు గారిని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. ముఖ్యమంత్రిగా ఆయన నియోకవర్గంలోని ప్రతి గ్రామం తిరగడం సాధ్యం కాదు కాబట్టి ఆ బాధ్యత నేను తీసుకున్నాను. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇక్కడ పర్యటిస్తున్నాను. గ్రామాలకు వెళ్లి అక్కడి ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నాను. గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశాం. రాష్ట్రాన్ని బాగుచేయడం చంద్రబాబు గారి వల్లే అవుతుందనే నమ్మకంతో ప్రజలు గెలిపించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. నేను గతంలో పబ్లిక్ గా మాట్లాడింది లేదు. హెరిటేజ్ వ్యవహారాలు మాత్రమే చూసుకునేదాన్ని. నిజం గెలవాలి యాత్ర చేపట్టినప్పుడు రాష్ట్ర ప్రజలు , టీడీపీ నేతలు, కార్యకర్తలు నన్ను ముందుండి నడిపించారు. వారు అందించిన సహకారం నేను ఎప్పటికీ మర్చిపోలేను. సమాజం అభివృద్ధి చెందడంలో మహిళలదే ముఖ్యపాత్ర. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభ పరిణామం. వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. మహిళల ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. పురుషులు తమ వృత్తిలో రాణించాలంటే కుటుంబ మద్దతు ఎంతో అవసరం. ప్రజాసేవలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు నేను, మా కోడలు బ్రాహ్మణి పూర్తి సహకారం అందిస్తామని నారా భువనేశ్వరి తెలిపారు.

### కుప్పానికి పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు

ఒక పరిశ్రమ పెట్టే ముందు పారిశ్రామికవేత్తలు లాభ,నష్టాలు బేరీజు వేసుకుంటారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదు. కూటమి ప్రభుత్వంలో వచ్చాక సీఎం చంద్రబాబు గారి పాలనదక్షతపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కుప్పం నియోజకవర్గానికి రూ. 7,121 కోట్ల విలువైన పెట్టుబడులతో 17 పరిశ్రమలు తీసుకొచ్చారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమందికి ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులతో 7 పరిశ్రమలు స్థాపించారు. వీటి ద్వారా 7093 మందికి ప్రత్యక్షంగా, 15,237 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కుప్పంలో అడిడాస్ కంపెనీ ఫుట్ వేర్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. మహిళలు స్వయం సమృద్ధి సాధించడం కోసం చంద్రబాబు గారు ఎలీప్ సంస్థను కుప్పానికి తీసుకొచ్చారు. ఇందులో శిక్షణ తీసుకున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. కుప్పానికి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టారు. స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేశారు. చెత్త ద్వారా సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ తెచ్చారు. మంకలదొడ్డి గ్రామానికి రోడ్ కనెక్టివిటీ నిమిత్తం రూ. 4 కోట్లకు పైగా వ్యయంతో బీటీ రోడ్లు వేశారని నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం మండలం టి.సదుమూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన నారా భువనేశ్వరి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. టి.సదుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.

### గత పాలకులు రాష్ట్రాన్ని దోచేశారు

సింగారపురంలో మారెమ్మ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం నారా భువనేశ్వరి గ్రామంలోని మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... గత పాలకులు రాష్ట్రాన్ని దోచేసి ప్రజలను ఇబ్బందలకు గురిచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల కష్టాలు తీరాయి. చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజల కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. గత పాలకులు ఎంత బీభత్సం చేశారో చూశాం. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయంటే అందుకు చంద్రబాబు గారిపై ఉన్న నమ్మకమే కారణం. కూటమి ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తోంది. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది.అనకాపల్లి జిల్లాలో

5లో

# టిడిపికార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి విజయ సారధులు

- కార్యకర్తల త్యాగాలు టిడిపి విజయానికి మూల బిందువులు
- కార్యకర్తల సంక్షేమం, పార్టీ పదులతో గుర్తింపు,
- ప్రజా సేవకుడిగా.... నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ సారధిగా పనిచేస్తున్న: ఎమ్మెల్యే పులివర్తి నాని




చంద్రగిరి : టిడిపి కార్యకర్తలు, నాయకులే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక లాంటి వారిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం,ఐతే పల్లి గ్రామంలో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలతో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అందరినీ పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు అడిగారు.ఈ సందర్భంగా యంయల్ఏ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి అడ్డుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలుపించటానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి తాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని వారికి వివరించారు.చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని కూడా తాను పట్టించుకోవడం లేదనీ చెప్పకొచ్చారు.మన పార్టీ నాయకులు కార్యకర్తలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తూ వున్నానని తెలియజేసారు.తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కు ఎంత గౌరవిస్తానో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అదేవిదంగా గౌరవిస్తానాని చెప్పారు.కాలానుగుణంగా అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టిస్తున్న ఏకైక నాయకుడు మన అధినాయకుడు చంద్రబాబు నాయుడని అని కొనియాడారు.పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని,

ఇది ప్రతి ఒక్కరు నమ్మాల్సిన విషయం అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు సాధకబాధలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు నియోజక వర్గమంతా ప్రతి గ్రామానికి, గడపకు తిరిగిన నాయకుడు మన ఎమ్మెల్యే నానీ అని గుర్తు చేసారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టే విధంగా ఎమ్మెల్యే నాని కష్టపడుతున్నట్లు చెప్పారు.పార్టీలకు అతీతంగా చంద్రగిరి నియోజవర్గాన్ని అభివృద్ధి వైపు ముందుకు వెళుతున్నట్లు నాయకులు తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసినప్పటికీ ... మన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టిస్తుందన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎజిపల్లి బాల, చంద్రగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు గౌస్ బాషా, గిరిధర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ శివకోటి రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, హేమంభరదర రావు, అత్తూరు తులసీశ్వర్ రెడ్డి, లీగల్ సెల్ రవి,

నరసింగపురం సింగిల్ విండో అధ్యక్షులు రాజులుగారి వినోద్, ఎస్సీ సెల్ నాయకులు విసిరిపాటి శంకర్, మండే రావు,మండల మహిళా అధ్యక్షురాలు కొత్తపల్లి సునీత,అమ్ములు,క్లస్టర్, కో క్లస్టర్ ఇన్చార్జిలు,బూతు, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# పైపాళ్యం విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్ననారా భువనేశ్వరి




కుప్పంమార్చి 24 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి పైపపాళ్యం విలువల బడి కార్యక్రమంలో భువనమ్మ పాల్గొన్నారువిద్యార్థులను చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంటుంది.నేను చదువుకునేప్పుడు మోరల్ సైన్స్ సబ్జెక్ట్ ఉండేది. ఆ తర్వాత కాలంలో సబ్జెక్ట్ తీసేశారు. ఈ సబ్జెక్ట్ పెట్టాలని మంత్రి లోకేష్ గారికి విజ్ఞప్తి చేశాను మా నాన్న పేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత స్థానానికి వచ్చారు చిన్నతనంలో ఆయన సైకిల్ పై ఇంటింటింటి వెళ్లి పాలు అమ్మేవారు.వీధి దీపాల కింద కూర్చుని చదువుకునేవారు.వృత్తిరీత్యా నాన్నగారు బిజీగా ఉండటంతో అమ్మే మాతో ఎక్కువ సమయం గడిపేవారు. మాకు విలువల గురించి చెప్పి పెంచారు. కుటుంబంలో తల్లి ఎంతో కీలకం. పిల్లల ఎదుగుదలలో తల్లి పాత్ర ముఖ్యంచంద్రబాబు కూడా చిన్నతనంలో కిలోమీటర్లు నడిచి బడికి వెళ్లేవారు.వారు ఎదిగిన తీరు నాకు గర్వంగా అనిపిస్తుంది పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదు. ఒకే ఇంట్లో ఉండి కూడా పిల్లలు తమ కుటుంబసభ్యులకు ఫోన్లో మెసేజ్ చేస్తున్నారు. టెక్నాలజీని అవసరానికే వాడాలి మా చిన్నతనంలో ఫోన్లు, టీవీలు లేవు కాబట్టే సంతోషంగా ఉండేవారమని అనిపిస్తూ ఉంటుందిఅన్నీ మాకే తెలుసు అనే అహంభావంఎవరికీఉండకూడదు. అహంకారం మనల్ని పాతాళానికి నెట్టేస్తుంది పిల్లలు క్రమశిక్షణగా ఉండాలి. తల్లిదండ్రులను గౌరవించాలి.తల్లి దండ్రులు చెప్పిన మాట విధిగా వినాలి నేను మొదటినుంచి క్రమశిక్షణతో వ్యవహరిస్తాను. ఉమ్మడి కుటుంబం వల్లే మేమంతా కలిసిమెలిసిఉంటున్నాం.రాను రాను ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై మనుషుల మధ్య దూరం పెరిగిందని తెలిపారు



## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

బుచ్చినాయుడు కండ్రిక, మార్చి24,మనం న్యూస్:బుచ్చినాయుడు కండ్రిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "అవును, టీబీని మనం అంతం చేయవచ్చు" అనే నినాదంతో పాటు "టీబీ హారేగా, భారత్ జీతేగా" సందేశంతో 'టిబి ముక్త్ భారత్' నూరు రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించి, మానవహారం ద్వారా ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధి అని, దీని లక్షణాలు జ్వరం, దగ్గు, ఛాతినొప్పి, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. వృద్ధులు, హెచ్ఐవి బాధితులు, డయాబెటిస్ ఉన్నవారు, ధూమపానం చేసే వారు వంటి ప్రమాద వర్గాల వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ రోగులకు ఆరు నెలలపాటు ఉచితంగా మందులు అందించి పూర్తిగా నయం చేయవచ్చని, ప్రభుత్వం ద్వారా నెలకు రూ.1000 చొప్పున రూ.6000 ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీగా బయలుదేరి నాలుగు కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయురాలు చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

- రామనామ స్మరణతో మార్మోగిన తిరువీధులు

తిరుపతి, మార్చి 24,మనం న్యూస్:తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు మంగళవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 8.30 గంటలకు శ్రీ సీతా–లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తుల రామనామ స్మరణతో తిరుపతి తిరువీధులు మార్మోగాయి. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు భక్తి భావంతో రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన అనంతరం ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు.రథోత్సవానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక తాత్పర్యం ఉంది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులుగా భావిస్తారు. ఈ విధంగా శరీరాన్ని రథంతో పోల్చడం ద్వారా శరీరం వేరని, ఆత్మ భిన్నమని తెలియజేసే ఆత్మ–అనాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవం ద్వారా భక్తులకు ఈ తత్వజ్ఞానం తెలియజేయబడుతుంది.మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు జి. భానుప్రకాశ్ రెడ్డి,ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న,సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇంజినీరింగ్ అధికారులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మార్చి 25న చక్రస్నానంశ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు.



## తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారిని వదిలేది లేదు: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మార్చి24,మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. గత ఐదేళ్లలో అన్యమత ప్రచారం, డిక్లరేషన్ వంటి అంశాలపై స్పందించని వైసీపీ నాయకులు ఇప్పుడు హిందూ ముసుగులో రాజకీయ లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టీటీడీ వ్యవహారాలలో తీసుకున్న నిర్ణయాలు తిరుమల ప్రతిష్టను దెబ్బతీశాయని ఆరోపిస్తూ, స్వామివారి ప్రసాదం విషయంలో వచ్చిన వివాదాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల క్షేత్రాన్ని రాజకీయాలకు వేదికగా మార్చకూడదని, దాని పవిత్రతను కాపాడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు, డీప్ ఫేక్ వీడియోల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ప్రజలు ఇప్పటికే వాటిని గుర్తించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తిరుమల పవిత్రతకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.




## 28న పాత పంచాయతీ సముదాయ భవనం రూములు వేలం

- పంచాయతీ ఆదాయానికి గండి కొట్టిన వారు వేలానికిఅనర్హులు:!

పూతలపట్టు మార్చి 24 మనం న్యూస్:మండల కేంద్రమైన అంబేద్కర్ కూడలి హైరోడ్డు కు ఆనుకొని ఉన్న పంచాయతీ పాత భవనాలు రూములు 28వ తేదీ శనివారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మంగళవారం పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి తెలియజేశారు దినికి సంబంధించిన వేలం ప్రకటన ముద్రించిన పాంప్లెట్లను పూతలపట్టు వారపు సంత నందు పంపిణీ చేశారు అందులో పాత పంచాయతీ రూములు నాలుగు అందులో నాలుగో రూము ఎస్సీలకు కేటాయించబడినది మిగిలిన ఏడు రూములకు సంబంధించి నాలుగో రూము ఎస్సీలకు కేటాయించ బడిందని ఆయన తెలిపారుఈ మధ్యకాలంలో నిర్మించిన ఏడు రూములను వేలం వేస్తున్నట్లు ఆయన తెలియజేశారు మొదటి రూము డిపాజిట్ 69, వేల రూపాయలు అదేవిధంగా ఐదవ రూము డిపాజిట్ 69 వేల రూపాయలుగా నిర్ణయించారు మిగిలిన 9 రూములకు ఒక్కొక్క రూమునకు68 వేల 40 రూపాయలుచొప్పున డిపాజిట్ చెల్లించవలసిందిగా ఆయన తెలియజేశారు భూముల యొక్క హక్కు2026- 27 సంవత్సర కాలం అనగా 1.4. 2026 నుండి 31 3.2027 వరకు మాత్రమే వర్తిస్తుందని ఆయన తెలియజేశారు అంటే ఒక సంవత్సర కాలానికి వర్తిస్తుందని ఆయన తెలియజేశారు వేలంలో పాల్గొని పాల్గొనదలచినవారు పూతలపట్టు గ్రామపంచాయతీ నివాసులే ఉండాలన్నారు అదే విధంగా పంచాయతీకి ఎటువంటి బాకీలు ఉండరాదని ఆయన తెలియజేశారు వేలంలో పాల్గొనదలచిన వారు 2ఫోటోలు గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలో 28 తేదీ శనివారం ఉదయం 9 గంటలకు కార్యదర్శికి అందజేయాలన్నారు డిపాజిట్ దారులు నగదు రూపంలో పంచాయతీ కార్యదర్శి వద్ద చెల్లించాలని ఆయన తెలియజేశారు నాలుగు గంటలకు ముందుగానే పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వద్ద చెల్లించాలని ఆయన కోరారు వేళమును నిలుపుదల చేయుటకు గాని మరోవేల వేయుటకు గాని పంచాయతీ వారికి పూర్తి హక్కు కలగాని తెలిపారు అదే విధంగా పూతలపట్టు వారపూ సంత గేటు వసూలు చేయడం కొరకు డిపాజిట్ 2 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు వారు హెచ్చుపాటదారుడు వారం లోపల పూర్తి మొత్తం చెల్లించాలని కోరారు అదేవిధంగా వేలంలో తీసుకున్నవారు ఇండియన్ స్టాంప్ డ్యూటీ 3 పర్సెంట్ ప్రకారం కట్టవలసి ఉంటుందని తెలిపారు వేలం షరతులకు ఒప్పుకుని డిక్లరేషన్ కింద సంతకం చేసి ఇవ్వాలని ఆయన తెలిపారు అదేవిధంగా గ్రామపంచాయతీ సంబంధించి బాకీలు ఉన్నవారు ఇంటి పన్ను బాకీ ఉన్నవారు వేలంలో పాల్గొనుటకు అనర్హులని అని తెలిపారు గుత్తకు కట్టుబడిన కాలము పూర్తి అయిన వెంటనే ఆ పంచాయతీ భవనం రూములను పంచాయతీ అధికారులకు స్వాధీన పరసవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు వివరములు కొరకు పంచాయతీ కార్యాలయం పనిచేయత కార్యదర్శి సెల్ నెంబర్ 82 47 0 48 230 నెంబర్స్ సంప్రదించాలని ఆయన తెలియజేశారు వేలంలో నిర్వహించు విషయమై దండోరా వేయించినారు పంచాయతీలో రెండంతస్తుల బిల్డింగ్ కట్టిన గృహ యజమానులు తప్పనిసరిగా పంచాయతీ అప్రూవల్ చేసుకున్న వారు మాత్రమే వేలంలో పాల్గొనడానికి అర్హులు అన్నారు అలా అప్రూవల్ తీసుకోకుండాఇళ్ల నిర్మించుకున్న వారు వేలం పాటకు అనర్హులని తెలిపారు

## టిబి నివారణకు అందరం కృషి చేద్దాం.

- టీబీ లేని దేశాన్ని సాధిద్దాం: డాక్టర్ చంద్రశేఖర్.



పీలేరు మార్చి 24 మనం న్యూస్: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం టీబీ ముక్త భారత్ అభియాన్ 100 రోజుల టీబీ అవగాహన కార్యక్రమంలో భాగంగా పీలేరు ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, పీలేరు టిబి యూనిట్ నియోజకవర్గ వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో పీలేరు ప్రాంతీయ వైద్యశాల వద్ద ప్లకార్డులు చేతపట్టి టిబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది. టీబీని అంతం చేద్దాం దేశాన్ని కాపాడుదాం. టీబీ మహమ్మారిని తరిమికొడదాం అంటూ నినాదాలు చేస్తూ ప్రాంతీయ వైద్యశాల నుండి అంబేద్కర్ వలయం వరకు ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పాడి ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు అవగాహన కలిగించే విధంగా టీబీ నివారణ నినాదాలు చేశారు. అనంతరం వైద్యశాల సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేగల్లు తలుపుల మేళ్లచెరువు గర్నిమిట్ట గారంపల్లి, కలకడ టీబీ సేవలలో ఉత్తమ సేవలు కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగవేణి, రేగల్ల ప్రాథమికఆరోగ్య వైద్యాధికారిణి రాధా మాధవి,తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శ్రీగిరిషా, క్షయ వ్యాధి పర్యవేక్షకులు మోహన్, పీహెచ్ఎన్ కుసుమకుమారి, హెచ్ ఈ కృష్ణమ్మ, రోజామణి, చిన్నప్పఆరోగ్య కార్యకర్తలు శివ ప్రసాద్, మనోహర్ ద్రాక్షాయిని, ధనంజయ, లావణ్య, ఎమ్మెల్ హెచ్ పీ నాగ ప్రణీత, అమ్మాజీ చంద్రలేఖ ఆయేషా రాజేశ్వరి, టీబి ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి గారంపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన




పుత్తూరు మార్చి 24 మనం న్యూస్ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ క్షయ వ్యాధి ప్రతి సంవత్సరం సుమారు ఒక కోటి మందికి సోకుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేసిందని, దీని నివారణకు బీసీజీ వ్యాక్సిన్ లభిస్తుందని, దీని చికిత్స కు ప్రభావంతమైన ఆంటీబయోటిక్ ఔషధాలను 6 నుండి 9 నెలలపాటు క్రమం తప్పకుండా వాడటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శాంసన్ రాజు, డాక్టర్ వెంకట కృష్ణయ్య క్షయ వ్యాధి చరిత్ర వ్యాప్తి లక్షణాలను వ్యాధి నిర్ధారణ పద్ధతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ జి కోటేశ్వరయ్య డాక్టర్ మన్యం నరసింహులు డాక్టర్ పి హరిబాబు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంకలదొడ్డిలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం

- నారా భువనేశ్వరి





కుప్పం మార్చి 24 మనం న్యూస్

కుప్పం మండలం సంబంధించి మంకల దొడ్డి లో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం భువనమ్మ నిర్వహించారురాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, ప్రజలకు సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభ పరిణామం. వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర. మహిళల ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోంది.కుప్పం నియోజకవర్గ ప్రజలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.ఇక్కడి ప్రజలు మమ్మల్ని ఎంతో ఆదరించారు. చంద్రబాబు గారిని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారుగ్రామాలకు వెళ్లి అక్కడి ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నాను. గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశాం. రాష్ట్రాన్ని బాగుచేయడం చంద్రబాబు గారి వల్లే అవుతుందనే నమ్మకంతో ప్రజలు గెలిపించారు నిజం గెలవాలి యాత్ర చేపట్టినప్పుడు రాష్ట్ర ప్రజలు , టీడీపీ నేతలు, కార్యకర్తలు నన్ను ముందుండి నడిపించారుగత ఐదేళ్లలో రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదు. కూటమి ప్రభుత్వంలో వచ్చాక సీఎం చంద్రబాబు గారి పాలనదక్షతపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయి20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది ముఖ్యమంత్రి చంద్ర బాబు కుప్పం నియోజకవర్గానికి రూ. 7,121 కోట్ల విలువైన పెట్టుబడులతో 17 పరిశ్రమలు తీసుకొచ్చారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమందికి ఉపాధి లభిస్తుందిఇప్పటికే నియోజకవర్గంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులతో 7 పరిశ్రమలు స్థాపించారు. వీటి ద్వారా 7093 మందికి ప్రత్యక్షంగా, 15,237 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కుప్పంలో అడిడాస్ కంపెనీ ఫుట్ వేర్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. మహిళలు స్వయం సమృద్ధి సాధించడం కోసం చంద్రబాబు ఎలీప్ సంస్థను కుప్పానికి తీసుకొచ్చారు. ఇందులో శిక్షణ తీసుకున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. కుప్పానికి హంద్రినీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టారు. చెత్త నుంచి సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు

## పేదలకు ఇంటి స్థలాలు ఇస్తానన్న కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి: సిపిఐ

- ప్రభుత్వాలు మారుతున్న పేదల బతుకులు మారడం లేదు.




చంద్రగిరి మా ర్చి 24 మనం న్యూస్: పేద మధ్య బడుగు బలహీన వర్గాలకి రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు ఇంటి స్థలాలను మంజూరు చేసి పక్క గృహాలు కట్టించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక చంద్రగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా ని ర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న పేదల బతుకులు మారలేదన్నారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి పేద ప్రజలను ఓట్లతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామని హామీ అమలు చేయాలన్నారు.ముఖ్యమంత్రి హామీ అమలు చేయడం లో మాట తప్పుతున్నరన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు పేదలకు ఎలాంటి హామీలు గానీ, ఇంటి స్థలాలు గాని, విడో పెన్షన్లు గాని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు భూములు గాని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకొని మేమే ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి ఇంటి స్థలాలు కేటాయిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు, ఏఐటీయూసీ నియోజకవర్గ ఇన్చార్జి కేవై రాజా,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉదయ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహేంద్ర, స్కూల్స్ స్లీపర్ యూనియన్ జిల్లా కార్యదర్శి లాజర్, మహిళా సంఘం నాయకురాలు పార్వతి, గీత, బాబు, రేణుక, మునెమ్మ తదితరులు పాల్గొన్నార.

## సైబర్ క్రైమ్ భద్రత విషయంలో భారత ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది

- ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) ద్వారా దేశవ్యాప్తంగా హెచ్చరికలు జారీ చేస్తోంది
- సైబర్ దోస్త్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తోంది
- ధ్రప్రదేశ్ కు సహాయ సహకారాలందించడంలో కీలక భూమిక పోషిస్తోంది
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి
- లోక్ సభలో సైబర్ క్రైమ్కు సంబంధించిన వివరాలడిగిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వం
- లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ



చిత్తూరు (ఢిల్లీ: సైబర్ క్రైమ్ భద్రత విషయంలో భారత ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) ద్వారా దేశవ్యాప్తంగా హెచ్చరికలు జారీ చేస్తోందన్నారు.సైబర్దోస్త్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తోందని ఆయన వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహాయ సహకారాలందించడంలో కీలక భూమిక పోషిస్తోందని తెలియజేశారు.పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత ్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,మంగళవారం లోక్ సభలో లోక్ సభలో సైబర్ క్రైమ్కు సంబంధించిన వివరాలడిగారు. ఇందులో ముఖ్యంగా...,గత ఐదు సంవత్సరాలలో దేశంలో నమోదైన సైబర్ సంఘటనల సంఖ్య..? సైబర్-సంఘటనల వివరాలను అత్యధిక సంఖ్యలో నివేదించిన రాష్ట్రాలు, అలాంటి దుర్బల రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఏదైనా ప్రత్యేక సహాయం ఉందా..?సామర్థ్యం-నిర్మాణం లేదా సాంకేతిక మద్దతు వాటి వివరాలు..? చెప్పిన కాలంలో సైబర్ సంఘటనల కారణంగా సంభవించిన ఆర్థిక నష్టం ..? గత ఐదు సంవత్సరాలలో సైబర్ నేరాలకు పాల్పడిన వ్యక్తులు లేదా సంస్థల సంఖ్య ? అలాంటి కేసుల నుండి వసూలు చేసిన మొత్తం యొక్క వివరాలు..! సైబర్-క్రైమ్ ఇవెస్టిగేషన్, డిజిటల్ ఫోరెన్సిక్స్ , రాష్ట్రాల మధ్య అంతర-ఏజెన్సీ సమన్వయాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు లేంటన్న ? అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని కోరారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.దీనికి తక్షణం స్పందించి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ.., తాను అడిగిన ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సైబర్ సంఘటనలను ఎదుర్కోవడానికి రాష్ట్రాలకు అనేక సహాయాలు అందిస్తోందన్నారు. సైబర్దోస్త్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం,1930 హెల్ప్లైన్, cyber-crime.gov.in వంటి రిపోర్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం,ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) ద్వారా దేశవ్యాప్తంగా హెచ్చరికలు జారీ చేయడం,సైబర్ నేరాల నివారణ, దర్యాప్తు, బాధితులకు సహాయం అందించడం,రాష్ట్రాల్లో సైబర్ సెల్లను ఏర్పాటు చేయడం,పోలీసు బలగాలకు సాంకేతిక శిక్షణ అందించడం,సైబర్ క్రైమ్ శిక్షణా పోర్టల్ ద్వారా పోలీసు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం,ఈ చర్యల ద్వారా, కేంద్ర ప్రభుత్వం సైబర్ సంఘటనలను ఎదుర్కోవడానికి రాష్ట్రాలకు సహాయం అందిస్తోందనీ కేంద్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం తెలియజేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000 సెక్షన్ 70బి నిబంధనల ప్రకారం, సైబర్ సెక్యూరిటీ సంఘటనలకు ప్రతిస్పందించడానికి ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్టి- ఇన్) జాతీయ ఏజెన్సీగా నియమించబడిందన్నారు. సిఇఆర్టి-ఇన్కు నివేదించిన, లేదా ట్రాక్ చేసిన సమాచారం ప్రకారం, 2021 14,02,8092022 13,91,4 572023 15,92,9172024 20,41,3602025 29,44,248 పైన పేర్కొన్న గత ఐదేళ్లలో సెక్టార్లతో సహా అత్యధిక సంఖ్యలో సైబర్ సంఘటనలు నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ నుంచి నివేదించబడ్డాయన్నారు.

## ఉపాధి సిబ్బందిపై పిడి ఆగ్రహం

- నస్పెండ్ చేసి ఇంట్లో కూర్చోబెడత
- ఉపాధి సిబ్బందిపై పీడీ రవికుమార్ ఆగ్రహం



వెదురుకుప్పం: మనం న్యూస్ మార్చి 24: ఏం తమాషాగా ఉందా నస్పెండ్ చేసి ఇంట్లో కర్చోబెడత జాబ్ కార్డ్ అప్లోడ్ ఎందుకు చేయలేదంటూ టీకేఎం పురం క్షేత్ర సహాయకుడుపై డ్వామా పీడీ రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 2024 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ కింద గ్రామాల్లో వివిధ పనుల కోసం 10.78 కోట్లు నిధులు వెచ్చించారు. దీనికి సంబంధించి సామాజిక తనిఖీ జరగగా మంగళవారం వెదురుకుప్పంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈసంధర్భంగా పీడీ రవికుమార్ ఉపాధి సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు సంబంధించి ఎక్కడా నేమ్ బోర్డులు, ఫొటోలు అప్లోడ్ చేయకపోవడంపై ఆసహనం వ్యక్తం చేశాడు. జాబ్ కార్డ్స్ సకాలంలో ఆప్ లోడ్ చేయకపోవడంతో నీ కోసం మరో ఆసిస్టెంట్ని పెట్టేదా అంటూ టీకేఎంపురం క్షేత్ర సహాపడిని ఏకరువు పెట్టారు. కనీసం సోషల్ ఆడిట్ ఉంది అడుగుతారని ఆలోచన లేదా అని ప్రశ్నించారు. ఇదే క్రమంలో ఎం బుక్లలు కష్టమూసుకుని రాస్తావా అంటూ వేఈ మునిరత్నంను అడిగారు. సక్రమంగా పనిచేయకపోతే పిడి రవికుమార్ మండిపడ్డారు. మొక్కల పెంపకానికి సంబంధించి బిల్లులు ఎలా చెల్లించారని టెక్నికల్ అసిస్టెంట్ రూపేష్పా అసహనం చెందారు. గ్రామాల్లో పనిచేసిన పనులకు సంబంధించి ఫొటోలు సక్రమంగా అప్లోడ్ చేయలేకపోవగా సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని ఇన్నేళ్లగా పనిచేసి నేర్చుకున్నది ఇలాగేనా అయూ మందలించారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నాడు. ఈకార్యక్రమంలో ఏపీడీ సునీల్ కుమార్ ఎంపీడీఓ పురుషోత్తం. ఏపీఓలు మీనాకుమారి. ఇందు. ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.రూ.22037 36వరీకి ఆదేశం...మండలంలోని 2021-2025 సంవత్సరంలో జరిగిన గ్రామీణ ఉపాధి పథకంలో వేజ్ రూ.3 కోట్లు ఖర్చు పెట్టగా ఇందులో రూ. పేమెంట్ కింద రూ. 7.79 కోట్లు, మెటీరియల్ పనుల 22037 లు రికవరీ వీడీ రవికుమార్ ఆదేశించారు. ఇందులో భాగంగా బొమ్మయ్య పల్లె పంచాయతీలో రూ. 1990, దిగువవల్లాలు రూ.9065. గౌడుగుచింత రూ.15:38. జక్కినౌన రూ. 1000, మారు రూ. 3000, మారేపల్లె రూ.2 వేలు. పాతగుంట రూ. 1000, టీకేఎం పురం రూ.4591. తిరుమలయ్యపల్లె రూ.1883, యనమలమంద రూ. 1833 రికవరీకి ఆదేశించారు. వీటిని తక్షణమే రికవరీ చేయాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజలు సమస్య చెప్పారు వెంటనే సమస్య.పరిష్కరించిన గురజాల



(చిత్తూరు,మార్చ్24,మనం న్యూస్);- చిత్తూరు నగరంలోని 46వ వార్డు పరిధిలో ఉన్న సురేంద్ర గార్డెన్, BSR నగర్ ప్రాంతం లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని 13-03-2026న చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కి తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వల్లేరు భవ్య చౌదరి ఆధ్వర్యం లో మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేవలం పది రోజుల వ్యవధిలోనే మంగళవారం నీటి కొరకు బోరు వేయించి శాశ్వత పరిష్కారం చూపించడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి శవల్లేరు భవ్య చౌదరి మాట్లాడుతూ,"ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సేవలు అభినందనీయం. మీలాంటి నాయకత్వం కింద మేము కూడా పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు.. చిత్తూరు అభివృద్ధి కోసం మీరు ఇంకా ఎన్నో సేవలు చేయాలని కోరుకుంటున్నాం. 46వ వార్డులో ఇప్పటివరకు అనేక సమస్యలకు పరిష్కారం చూపిన మీ గొప్ప మనసుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మా సమస్యను.పరిస్కరించగలరాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కలికిరిలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



కలికిరి మార్చి 24 మనం న్యూస్ :స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) విభాగం ఆధ్వర్యంలో "ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరితో క్షయ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగిరెడ్డి, ఎం.పి.హెచ్.ఎస్ సుధాకర్ మరియు డాక్టర్ ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షయవ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. "అవును! మనం క్షయవ్యాధిని అంతం చేయగలం!" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం, క్షయ రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేస్తామని విద్యార్థినులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. గులాబ్ జాన్ సమన్వయం చేయగా, అధ్యాపకులు స్వర్ణలత, కె. మాధవి, లిఖిత, హాజీరా, జి. మాధవి, శైలజ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## అవగాహనతో క్షయ వ్యాధి నివారణ సాధ్యం : రవిరాజు

- ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ
- టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ




తిరుపతి మార్చి 24: క్షయ వ్యాధి పట్ల కనీస అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు పాటించి టీవీ వ్యాధిని శాశ్వతంగా దూరం చేయవచ్చునని డి ఎం అండ్ హెచ్ ఓ నాయక్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా తిరుపతి జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ద్వారా మంగళవారం ఉదయం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల నుండి రుయా హాస్పిటల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటూ డాక్టర్ల సూచనలు పాటిస్తే చేయ వ్యాధికి దూరంగా ఉండవచ్చును అన్నారు. యూఎస్ఏ కు చెందిన అడాప్ట ఏ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ పందాటి భూపతి చే లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా టీవీ రోగులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు ర్యాలీలో పాల్గొనే విజయవంతం చేశారు

## కేంద్రీయ విద్యాలయంలో మార్చి నెలాఖరుకు పనులన్నీ పూర్తి కావాలి..

- ఇరువారంలోని కేంద్రీయ విద్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్



(చిత్తూరు , మార్చి 24 మనం న్యూస్): కేంద్రీయ విద్యాలయంలో మౌలిక సదుపాయాలు, ఇతర పనులన్నీ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి తరగతులు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఇరువారంలో కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భవనంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనం లోపల, బయట జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. ఇంటర్నల్ రోడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పిల్లల ఆట స్థలంలో ప్లే ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లలో ఇండియన్, వెస్ట్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, యూరినల్స్ కు ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. తరగతి గదిలో తగిన లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, భవనం వెలుపల లైటింగ్ సామర్థ్యం పెంచాలన్నారు. అనంతరం అడ్మిషన్లు జరుగుతున్న తీరును పరిశీలించారు. అడ్మిషన్లు ఏ ఏ తరగతికి చేస్తున్నారు, అడ్మిషన్ ప్రక్రియ ఎలా ఉంది, ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు అని ప్రిన్సిపాల్ రూథర్ తో ఆరా తీశారు. బోధన విషయంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, విద్యా బోధనలో ఎలాంటి లోటు ఉండరాదు అన్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, నగర పాలక ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకుల సక్రమంగా పంపిణీ చేయండి తాసిల్దార్ లక్ష్మమ్మ

సుండుపల్లి మార్చి 24 మనం న్యూస్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ సరుకుల పంపిణీ పారదర్శకంగా జరగాలని లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సుండుపల్లి తహసిల్దార్ లక్ష్మమ్మ రేషన్ డీలర్లకు ఆదేశించారు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల సరఫరా పంపిణీ ప్రక్రియపై రెవెన్యూ అధికారులతో కలిసి డీలర్లకు పలు సూచనలు చేశారు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం మరియు ఇతర సరుకులు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు పంపిణీ సమయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారుడీలర్లకు దిశానిర్దేశంప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు రేషన్ షాపుల వద్ద ప్రజలకు కనీస వసతులు కల్పించాలి పంపిణీలో పారదర్శకత పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలి" అని తహసిల్దార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్ రెడ్డి ఎన్ ఫోర్స్ డీటీ రవికుమార్ ఆర్ ఐ జ్యోతి,మండల రెవెన్యూ సిబ్బంది సుండుపల్లి మండలానికి చెందిన రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తగ్గువారి పల్లిలో వారవ సంత వేలం

- స్థానిక సర్పంచి పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వేలం



బంగారుపాలెం మార్చి24 మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోని తగ్గు వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నేడు వారపు సంత వేళ వేస్తున్నట్లు పంచాయతీ సర్పంచి వాణిప్రియ. పంచాయతీ కార్యదర్శి శేషు. వై సర్పంచి లోకనాథ నాయుడు. వారి ఆధ్వర్యంలో నేడు 10. 30. నిమిషములకు వేలం చేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొంటాల్సిన వారు 50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. డిపాజిట్ కట్టిన తర్వాత వేలంలో వ్యాపారస్తులు పాల్గొని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మహాభారత యజ్ఞంలో ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్య ప్రదర్శనలు.



కలికిరి మార్చి 24 మనం న్యూస్ :కలికిరి పట్టణంలోని బీడీ కాలనీ కి సమీపంలో గత 12 రోజుల గా మహాభారత యజ్ఞం ఘనంగా జరుగుతోంది సోమవారం మధ్యాహ్నం శ్రీమతి జ్యోత్స్న చే హరికథా గానం ప్రేక్షకులను అలరించింది. రాత్రి శ్రీ వారాహి గ్లోబల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ శ్రీమతి నాగలక్ష్మి వ్యాస్ ఆధ్వర్యంలో చిన్నారుల భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు వివిధ భక్తి పాటలకు చేసిన నృత్యాలు చూపరులను కట్టిపడేశాయి. ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది. అనంతరం నిర్వాహకులు సిబ్బాల దినకర్,వాటర్ షెడ్ రవి, డాక్టర్ ఆనంద్, సిద్దయ్య లు భరత నాట్యంలో విశేష ప్రతిభ కనపరచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మహాభారత యజ్ఞం లో రాయలపేట కు చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్యకళా మండలి కి చెందిన కళాకారులు ప్రదర్శించిన గయోపాఖ్యానం నాటకం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది.

## ఘనంగా జననేత జన్మదిన.వేడుకలు



(చిత్తూరు,మార్చ్24, మనం న్యూస్): చిత్తూరు ప్రజల ఆశాజ్యోతి జననేత తెదేపా నాయకులు మాజీ ఎమ్మెల్యే సీ.కే.బాబు జన్మదిన వేడుకలు మంగళవారం నగరం లో ఆయన అభిమానులు.. ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిమానుల సమక్షంలో సీకే బాబు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున సీకే బాబు కి పుష్పగుచ్ఛములు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చిత్తూరులోని గాంధీ రోడ్,మార్కెట్ చౌక్,మిట్టూరు,జానకార పల్లి నందు అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..

## టి.బి పట్ల అప్రమత్తం గా ఉండాలి -డాక్టర్ సుమంత్

- వ్యాధి గ్రస్తులకు నిక్షయ్ పోషణ్ అభియాన్ తో పోషకారం సరఫరా చేస్తున్నట్లు వైదులు వ్యక్తం
- క్షయ వ్యాధి నిర్ములనకు కృషి చేద్దాం-కోర్ ప్రతినిది తులసి



చిన్నగొట్టిగల్లు మార్చి 24 మనం న్యూస్:టి బి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నెరబైలు డాక్టర్ సుమంత్ పేర్కొన్నారు.మంగళవారం నెరబైలు, ఎర్రవారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జాతీయ క్షయ వ్యాధి నిర్ములన దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లీనా కుమారి మాట్లాడుతూ 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయవ్యాధికి కారణమయ్యే మైక్రో బాక్టీరియా ట్యూబర్ కిలోసిస్ ను కనుగొనడంతో క్షయవ్యాధిపై అవగాహన పెంచడం తో పాటు 2025 నాటికి భారతదేశంలో ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం ప్రధాన ఉద్దేశమన్నారు. డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ద్వారా ఉచిత చికిత్స, నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా రోగులకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు.కోర్ ప్రతినిది తులసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన అంటువ్యాధి అయిన టిబి వ్యాధిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అందుకోసం కోర్ సంస్థ స్వచ్ఛందంగా కృషి చేస్తూ ప్రజలకు వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తున్నదన్నారు. అనంతరం ర్యాలీ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఅడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మదన్ మోహన్ రాజు,డాక్టర్ అశ్రీత, ఆరోగ్య విస్తరణ అధికారి రత్నయ్య, సూపర్వైజర్ రఘు ఏ ఎన్ ఎం స్వప్న ఆశాలు తిరుమలమ్మ,కోర్ ప్రతినిధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇరగలమ్మ విగ్రహ ప్రతిష్ట

మనం న్యూస్ సదుం మార్చి 24: అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని నడిగడ్డ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ లోమంగళ వారం ఇరగలమ్మ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. కొత్తగా నిర్మించిన దేవాలయంలో గత మూడు రోజులుగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు మొక్కులు చెల్లించారు. కార్య నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ధర్మకర్తలు నీరు గట్టు వెంకటరమణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దాం. ఎంపీడీవో లీలా మాధవి. వైద్యాధికారీ మోనా..




చౌడేపల్లి మార్చి 24 మనం న్యూస్: క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ఎంపీడీవో లీల మాధవి మండల వైద్యాధికారిని మోనాలు అన్నారు ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన చౌడేపల్లి లో మండల ఆరోగ్యశాఖ సచివాలయ అధికారులు కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పై పరీక్షలు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ఎంపీడీవో కార్యాలయం ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## టాటా సంజీవని వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం




శాంతిపురం మండలం మార్చి 24 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుప్పం నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యము మెరుగుదలకై "సంజీవని "అనే నూతన ఆరోగ్య కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఇందులో భాగంగా సంజీవని టాటా డిజిటల్ నర్వ్ సెంటర్ ద్వారా ప్రజలకు అందించు వైద్య సేవలపై అవగాహన గ్రామసభను మంగళవారం కర్లగట్ట గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లగట్ట యూనిట్ ఇంచార్జ్ గిరిధర్ మాట్లాడుతూ టాటా సంజీవని ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని గుర్తించడం,క్యూ లైనులో నిలబడే అవసరము లేక పోవడం,క్యూఆర్ కోడ్,మొబైల్ అప్లికేషన్,టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా వైద్యులతో సంప్రదింపులు జరపవచ్చని తెలిపారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ టాటా సంజీవిని ద్వారా ప్రజల ఆరోగ్య రికార్డులు భద్రపరచడం,అవసరమైన వారికి చికిత్సలు మెరుగైన వైద్యం అందించడానికి దోహదపడుతుందని తద్వారా ప్రజలకు త్వరగా వైద్య సేవలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాటా సంజీవిని సిబ్బంది అధికారులు ఎం పి హెచ్ డబ్ల్యు వెంకటరమణ మరియు పలువురు నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం. మార్చ 24 ( మనం న్యూస్): కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులకు పూజారి చిదంబరం. శివ ప్రసాదాన్ని. రాగి అంబలిని అందజేశారు ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్. ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## పాలీహౌస్ పరిశ్రమ స్థల పరిశీలన చేసిన... పాలీహౌస్ చైర్మన్ షబ్బీర్ ,ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్, ట్రైన్ కలెక్టర్ నరేంద్ర పడాల్.. ఆర్డీవో శ్రీనివాసులు



ఎస్ఆర్ పురం మర్చి 24 మనం న్యూస్...మండలం లోని పాతపాలెం రెవిన్యూ జిఎంఆర్ పురం రెవిన్యూ లో పాలి హౌస్ పరిశ్రమ నిర్మాణానికి స్థలాన్ని పాలిహౌస్ చైర్మన్ మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పరిశీలించారు.. పాలీహౌస్ పరిశ్రమ నిర్మిస్తే ఈ పాలే హౌస్ పరిశ్రమలో సుమారు 2000 మందికి ఉపాధి కల్పిస్తాం..పరిశ్రమ పక్కనే చిత్తూరు తర్చూరు ఎక్స్ప్రెస్ హైవే ఉండడం పరిశ్రమకు మంచి పరిణామం అని పాలీహౌస్ చైర్మన్ తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏ పి ఐ ఐ సి జెడ్ ఎం సుబ్బారావు, తాసిల్దార్ లోకనాథ్ పిలై, ఎంపీడీవో వనజ విఆర్ఓ చంద్రబాబు, ఎస్ ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు , ప్రధాన కార్యదర్శి వెంకటాచలం సహకార సంఘం చైర్మన్ నిరంజన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుప్పయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణిమ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి తోటి మురళి,బాలాజీ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు,మాధవ నాయుడు , డీలర్ల ప్రెసిడెంట్ జయరాం నాయుడు పాల్గొన్నారు.



## షష్టి సందర్భంగా సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు

కార్వేటి నగరం. మార్చ్ 24. మనం న్యూస్: కుమార గిరి పై వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి షష్టి మరియు మంగళవారం సందర్భంగా ఉదయం అభిషేకం పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు నిర్వహించారు సాయంత్రం 5:00 నుండి 6:00 వరకు "స్కంద షష్టి కవచం" పారాయణం జరిగింది ఈ కార్యక్రమమునకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రత్యేకంగా మాతృ మూర్తులు అందరూ పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలియజేశారు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం, కార్వేటినగరం.

## నిమోనియా వ్యాధితో బాధపడుతున్న దర్శన్ పరామర్శించిన.. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్



ఎస్ఆర్ పురం మర్చి 24 మనం న్యూస్.. ఎస్ఆర్ పురం మండలం మెదవాడ గ్రామానికి చెందిన ప్రకాష్ అశ్విని దంపతుల కుమారుడు దర్శన్ రెండు సంవత్సరాలు ఇతనికి నిమోనియా అనే వ్యాధితో బాధపడుతు న్నాడు ఈ సంఘటన తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ బెజవాడ గ్రామానికి చేరుకొని దర్శన్ పరామర్శించారు అలాగే వారి కుటుంబ సభ్యులను అతనికి ఏ విధంగా ట్రీట్మెంట్ చేస్తున్నారు ఎంత ఖర్చయింది అని వార్తలు అని అడిగి తెలుసుకున్నారు..అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దర్శన్ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు అలాగే చిన్న తయ్యూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గుండయ్య అనారోగ్యంతో బాధపడుతుంటే గుండయ్య ను పరామర్శించారు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు అలాగే పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రమేష్ ప్రమాదంలో కాలు ఆపరేషన్ జరిగింది రమేష్ ఇంటికి వెళ్లి రమేష్ ను పరామర్శించారు.. ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ భరోసా కల్పించారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు టిడిపి సీనియర్ నాయకుడు జలద్రనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు వాసు నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు బాలాజీ నాయుడు గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ సర్పంచ్ కుప్పయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

## సచివాలయ ఉద్యోగి నాగార్జున యాదవ్ పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

- నాగార్జున యాదవ్ ను పరామర్శించిన యాదవ్ నాయకులు
- సచివాలయాల ఉద్యోగులకు రక్షణ కల్పించాలిని డిమాండ్



తిరుపతి మార్చి 24 మనం న్యూస్:తిరుపతి నగరంలో 25వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి నాగార్జున యాదవ్ ఇంటి పన్నులు వసూలు చేయడానికి ప్రకాశం రోడ్ లో ఉన్న సి.ఎన్ ప్రింటర్స్ ఓనర్ వసంత కుమార్ ఇంటికి వెళ్ళాడు.మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 1,45,000 వేల రూపాయల పన్ను బకాయిలు కట్టమని అడిగినందుకు సచివాలయ ఉద్యోగి నాగార్జున యాదవ్ పై నలుగురు వ్యక్తులు తీవ్రంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెస్ట్ పోలీస్ స్టేషన్లో న్యాయం కోసం ఉన్న సచివాలయ ఉద్యోగి నాగార్జున యాదవ్ వైఎస్సార్ సిపి నేతలు పరామర్శించారు.మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, సచివాలయ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.నాగార్జున యాదవ్ కు న్యాయం జరగని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.నాగార్జున యాదవ్ ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు యాదవ్ ,మాజీ తాతాయగుంట గంగమ్మ గుడి చైర్మన్ కట్ట గోపి యాదవ్,తిరుమల వైఎస్ఆర్సిపి నాయకులు శరత్ యాదవ్ , తిరుపతి ఎనిమిదో వార్డ్ అధ్యక్షుడు మురళి యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు కృష్ణ యాదవ్ ,శేషు యాదవ్, శశి యాదవ్ తదితరులు ఉన్నారు.

## అన్ని ప్రాధమిక పాఠశాలల్లో గ్యారంటీ

- ఫౌండేషన్ లిటరశీ నుమరసీ సర్వే-ఎంఇఓ బాబ్జి



పాకాల, మార్చి 24,మనం న్యూస్ :మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థులకు నేటి నుండి గ్యారెంటీ ఫౌండేషన్a లిటరసి న్యూమరసి (G FLN ) సర్వే ను సి.ఆర్.పి.లు, క్లస్టర్ టీచర్స్ ద్వారా నిర్వహిస్తున్నామని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు.మంగళవారం ఆయన బందర్లాపల్లి బేసిక్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహి స్తున్నపరీక్షను పరీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ పరీక్ష లో తెలుగు, ఇంగ్లీష్ మరియు గణితం లకు చెందిన ప్రశ్నలు ఉంటాయని అన్నారు.ఈ పరీక్ష కేవలం సి.ఆర్.పి.లు ,క్లస్టర్ టీచర్ లకు చెందిన లీప్ యాప్ లాగిన్ లో మాత్రమే నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. పరీక్షల ప్రశ్నలు ఆన్లైన్ లోనే ఉంటాయని వాటిని పరీక్ష సమయంలో ఆ విద్యార్థి చదివి ఆ ప్రశ్నకు జవాబు నోటితో చెప్పితే అదే తీసుకుంటుందని అన్నారు.ఈ సర్వే ముఖ్య ఉదేశ్యం ప్రతి పిల్లవాడు చదవడం ,చదివిన దానిని అర్థం చేసుకొని దాని సారాంశాన్ని సొంత మాటల్లో వ్యక్త పరచడం అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పూతలపట్టులో యూ,టీ,ఎఫ్,3.0 రణభేరి నిరాహార దీక్ష

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప నాయుడు:!





పూతలపట్టు మార్చి 24 మనం న్యూస్:

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపుమే రకు మంగళవారంపూతలపట్టు నియోజకవర్గ స్థాయియు.టి.యఫ్రణభేరి 3.0 నిరాహార దీక్ష కార్యక్రమం మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన పూతలపట్టులో చేపట్టారు ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు రెడ్డప్ప నాయుడు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని, 29% ఐ.ఆర్. ప్రకటించాలని,గత 11వ పిఆర్సి బకాయిలు,2018 నుంచి డిఎ బకాయిలు,4 విడతల ప్రకటించాలని,సరెం డర్ లీవ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మినిమం టైమ్స్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి వాసుదేవరెడ్డి(1) పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్ రెడ్డి ఎంఈఓ (2) ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి కృష్ణమూర్తి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు సదాశివ రెడ్డి మాజీ అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు రాష్ట్ర కౌన్సిలర్ ఎస్సీ బాషా జిల్లా కార్యదర్శి జిల్లా సిపిఎస్ కన్వీనర్ సుధాకర్ పూతలపట్టు మండల అధ్యక్షులు వడివేలు ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్ నాయుడు కోశాధికారి నాగరాజు సిపిఎస్ కన్వీనర్ గిరి మహిళా ఉపాధ్యాయులు లతా ,కళావతి హేమలత పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల మండలం అధ్యక్షులు దేవరాజులు నాయుడు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బంగారు పాళ్యం అధ్యక్షులు మహేష్ బాబు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి యాదమరి మండలం అధ్యక్షులు సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి సర్దార్ తవణంపల్లి మండలం అధ్యక్షుడు రాజేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి సంఘ నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు మొదలైన వారందరూ పాల్గొన్నారు

### యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(H-176 సిఐటియు అనుబంధం )

# 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.



రాయచోటి మార్చి 24 మనం న్యూస్: ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటి లో 3వ రాష్ట్ర మహాసభల గోడపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిస్కమ్ అధ్యక్షులు కె సుబ్రహ్మణ్యం రాజు ముఖ్య అతిధులు గా హాజరై గోడ పత్రాన్ని ఆవిష్కరించారుఅనంతరం వారు మాట్లాడుతూ"విద్యుత్ రంగ ప్రైవేటీకరణ దుష్ప్రభావాలు-సంస్థలో కాంట్రాక్ట్ కార్మికుల విలీనం లాభాలు" అనే అంశంపై సదస్సు జరుగుతుంది కావున విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరూ హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు

స్థలం: యు.టి.ఎఫ్ భవన్ ఎస్.వి.డిగ్రీ కాలేజీ దగ్గర బాలాజీనగర్ కడప.తేది : 8.4.2026, (బుధవారం) సమయం: ఉ|| 10గం||లకు జరుగుతుందన్నారుట్రాన్స్కో జెన్కో డిస్కంలలో పనిచేస్తున్న అన్నిరకాల విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు దశాబ్దాల తరబడి విద్యుత్ సంస్థను నమ్ముకొని ఎప్పటికైనా పర్మినెంట్ చేస్తారన్న ఆశతో బానిసలుగా పనిచేస్తున్నారు. కాని విద్యుత్ యాజమాన్యం ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం తరువాత మర్చిపోవడంతో మన బ్రతుకుల్లో ఎటువంటి మార్పు లేకుండా ఉంది ఈ నేపథ్యంలో సిఐటియు ఇఫీ ఫెడరేషన్ గా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని తెలంగాణా తరహాలో సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని నికరంగా పోరాడుతుంది సిఐటియు యూనియన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇప్పటికి కాంట్రాక్ట్ కార్మికులకు సమస్యలు పరిష్కారానికి నోచుకో లేదు. పిఆర్సి ఇచ్చే సందర్భంలో కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరుగు తుంది ఎరియర్స్ పెయిడ్లిడేస్, ఇన్సెంటీవ్లు సకాలంలో ఇవ్వడంలేదు ఆన్ డ్యూటీ ప్రమాదాలు జరిగి మంచాన ఉన్నవారికి పూర్తి వైద్య సదుపాయం లేక జీవఛ్ఛావాలు లాగా బ్రతుకుతున్నారు యాజమాన్యం ప్రభుత్వం గాని పట్టించుకోవడంలేదు

కుటుంబాలను ఆదుకునే పరిస్థితిలేదు ఒకే పనిచేసే వారికి రకరకాలుగా తక్కువ వేతనాలు ఇచ్చి వారి శ్రమని దోచుకుంటున్నారు అదానీ అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ సంస్థలో అనేక విభాగాలను కట్టబెట్టడానికి కావాల్సిన ప్రైవేటీకరణ విధానాలను తెస్తున్నారు స్మార్ట్ మీటర్ల వలన మీటర్ రీడర్స్ బిల్ కలెక్టర్స్ ఇంకా అనేక విభాగాలలో ఉపాధికోల్పోయే పరిస్థితి వచ్చింది ఓపెన్ టెండర్ విధానాల వలన స్టోర్ హమాలీస్ తమ ఆదాయాన్ని కోల్పోయారు

### శ్రీ కోదండరామస్వామి ఆలయంలో

# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...!



చంద్రగిరి మార్చి 27 మనం న్యూస్ : చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మార్చి 28 నుండి ఏప్రిల్ 6 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఉదయం 9 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ దినేష్కుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.మార్చి 27న అంకురార్పణశ్రీ కోదండరా ముని బ్రహ్మోత్సవాలకు మార్చి 27వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఘనంగా అంకురార్పణ జరగనుంది. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, విష్వక్సేనారాధాన, పుణ్యాహవచనం, వాస్తు పూజ, అంకురార్పణ నిర్వహిస్తారు.మార్చి 28న ధ్వజారోహణం :మార్చి 28వ తేదీ ఉదయం 8 నుండి 8.45 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహిస్తారు. మార్చి 31న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహి స్తారు. ఏప్రిల్ 1న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఉరేగుతూ భక్తులను కటాక్షిం చనున్నారు. రూ.750/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్కు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజావ రోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు శ్రీ రామపట్టభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఊంజల సేవ జరుగనుంది

### కాణిపాకం వారపు సంత దినసరి సంత వేలం ద్వారా

# పంచాయతికి రూ15,54,520 ఆదాయం!



పూతలపట్టు కానిపాకం మార్చి 24 మనం న్యూస్:కాణి పాకం నందు మంగళవారం జరిగిన వారపు సంత దినసరి సంత వేలం ద్వారా 15 లక్షల 54 వేల 550 రూపాయలు పంచాయతీకి ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రమీల తెలిపారుకూరగాయలు పవన్ కళ్యాణ్, సెల్వం,వీరు ఇరువూరు దక్కించుకున్నారు. పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంకాణిపాకం గ్రామ పంచాయతీ పరిధిలోవారపు సంత దినసరి సంత వేలంపాటలో ఈసారి కూడా వారే దక్కించుకున్నారు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేలంపాటలో సాధారణంగా మంచి పోటీ ఉండేలా ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం పోటా పోటీగా వేలము పాట జరిగినది ఆసక్తి కనిపించింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఐరాల ఎంపిడిఓ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాటను పారదర్శకంగా నిర్వహించారు.ఈ వేలంలో మొత్తం 6 మంది బహిరంగంగా పాల్గొని ధరలు పెంచుతూ పోటీపడగా, మణికంఠేశ్వర స్వామి ఆలయ వద్ద గల వాణిజ్య గదులు మూడు, అద్దె గదులురెండు,గాయత్రి హోటల్ పక్క గల వాణిజ్య గదులు రెండు అధ్యగాదులు మూడు వేలంవిధానంలో తమ దరఖాస్తులను సమర్పించారు. దీంతో మొత్తం 6మంది వేలంపాటపోటి లో పాల్గొనడం గమనార్హం. గత సంవత్సరంమ ఈసారి అధికముగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలియజే శారు. రూ.15,54,520 లక్షలకు కుదిరిన నేపథ్యంలో, ఈసారి కూడా మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు ముందుగానే అంచనా వేశారు.అయితే అంచనాలను మించిపోయే విధంగా ఈసారి పోటీ తీవ్రంగా ఉండటంతోవేలంపాటధర గణనీయంగా పెరిగి రూ.15,54,520 చేరుకుంది. వేలంపాట సమయంలో పాల్గొన్నవారు .ఒకరిని మించి మరొకరు ధర పెంచుతూ ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించారు. చివరికిఅగరం పల్లెకు చెందిన పవన్ కళ్యాణ్ కాణిపాకానికి చెందిన సెల్వం అత్యధిక ధరను కోట్ చేసి ఈ ఏడాది కూడవారే దక్కించుకున్నారు.ఈ వేలంద్వారా గ్రామ పంచాయతీకి గతంతో పోలిస్తే గణనీయమైన అదనపు ఆదాయం లభించనుంది. ఈ ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, శానిటేషన్, పంచాయతిఅభివృద్ధికి మరమ్మతులు, త్రాగునీరు పంచాయతీ ప్రజలకు అవసర మైన సౌకర్యాల కల్పన వంటి పనులకు వినియోగించను న్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐరాల మండల ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ – సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చర్యలు



శ్రీకాళహస్తి, మార్చి24,మనంన్యూస్:శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల విభాగం'లో ఎమ్మెల్యే ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకు న్నారు. ప్రతి విన్నపాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయడం, క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం పై చర్చించారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.



## జిల్లా విద్యాశాఖాధికారిచే స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 24,మనం న్యూస్:ఏర్పేడు మండలం, మునగలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టెమ్ (STEM) ల్యాబ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ ల్యాబ్ ను క్రై సంస్థ, బెంగళూరు వారి సహకారంతో, ప్రగతి సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ స్టెమ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలలో గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విద్యలో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. వారికి విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు ఒక్కో పాఠశాలకు సుమారు రూ.7 లక్షల విలువైన స్టెమ్ ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ ల్యాబ్ ల ద్వారా ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు, డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు, బాల్య వివాహాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సైన్స్ కోర్సుల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్య అతిథి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, స్టెమ్ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడిబయటి పిల్లలు, బాల కార్మికులు, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రగతి సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య మాట్లాడుతూ, ప్రయోగాత్మకంగా నేర్చుకున్న విద్య ఎక్కువకాలం గుర్తుండి విద్యార్థులపై మంచి ప్రభావం చూపుతుందని అన్నారు. ఇటువంటి సదుపాయాన్ని అందించిన క్రై బెంగళూరు మరియు ప్రగతి సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.తిరుపతి డివిజన్ డీవైఈఓ ఇందిరా దేవి మాట్లాడుతూ, జిల్లాలో ప్రగతి సంస్థ ఏర్పాటు చేసిన ఏడవ స్టెమ్ ల్యాబ్ ఇదేనని తెలిపారు.ఈ సందర్భంగా సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు స్మార్ట్ సర్క్యూట్స్, న్యూటన్ నియమాలు, శరీర భాగాలపై ప్రయోగాలు ప్రదర్శించారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ, సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ చౌదరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖాసీంబీ, కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పారిశుద్ధ్యానికి ప్రోత్సాహం – 3 గార్బేజ్ ఆటోలు ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసన సభ్యులు





శ్రీకాళహస్తి రూరల్, మార్చి24,మనం న్యూస్:శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు కోకాకోలా కంపెనీ సి.ఎస్.ఆర్ నిధులతో రూ. 12 లక్షల వ్యయంతో మూడు గార్బేజ్ ఆటోలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని కాపుగున్నేరి, చెర్లోపల్లి, తొండమనాడు గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున (ఒక్కో ఆటో విలువ రూ. 4 లక్షలు) వాహనాలను కేటాయించారు.ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ చర్యతో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.సామాజిక బాధ్యతతో ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్న సంస్థలను అభినందిస్తూ,రాబోయే రోజుల్లో మరిన్ని మౌలిక వసతులు కల్పించి శ్రీకాళహస్తిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, కోకో కోల కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు,స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జనసేన ప్రదాత మోకాటసుబ్బయ్య బర్త్డే వేడుక.



పీలేరు మార్చి 24 మనం న్యూస్: పీలేరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసేన ప్రధాతగా వ్యవహరిస్తున్న పీలేరు పట్టణం కొత్తపేటకు చెందిన మోకాటి సుబ్బయ్య 43వ బర్తడే వేడుకలు మంగళవారం సాయంత్రం తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. తల్లిదండ్రుల దీవెనలు ఆశీర్వాదాలు తో పాటు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, ఉపాధ్యక్షులు గురు మోహన్, కార్యదర్శి రాజేష్ వెంకటరమణారెడ్డి, సూపర్ మార్కెట్ జగన్మోహన్, నాగరాజా సుబ్బరాజు, భార్గవ్ వెంకటరమణ, రమేష్, వెంకటేష్, యువ నాయకుడు మోకాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోకాటి సుబ్బయ్య మాట్లాడుతూ తల్లి తండ్రి గురువుల తర్వాత దైవంతో సమానమైన పవన్ కళ్యాణ్ అంటే వీరాభిమానం ఆయన ఆశయాలు సిద్ధాంతాలు నెరవేర్చడానికి నిత్యం కృషి చేస్తానని. ఈ పుట్టినరోజును తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు జనసేన నాయకులు మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాలు నమోదులో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పీలేరు అంటే జనసేన పార్టీకి బ్రాండ్ అని అన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- యుటిఎఫ్ డిమాండ్



తిరుపతి మార్చి 27,మనం న్యూస్: యూటీఎఫ్ రాష్ట్ర సంఘ పిలుపు మేరకు తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద నాయకులు సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాన్ని సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించారు. ఈ సమావేశం డివిజనల్ కోఆర్డినేటర్ హస్తి మురళి కృష్ణంరాజు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి * కే ముత్యాల రెడ్డి* మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని, పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని, 29% మధ్యంతర భృతి ప్రకటించాలని, మేము 57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, వయ్యాల మధు మాట్లాడుతూ పెండింగ్ డిఎ లు విడుదల చేయాలని మెడికల్ బిల్లులు సమస్య పరిష్కరించాలని, కోవిడ్ లో మరణించిన పంచాయతీరాజ్ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలకు సంబంధించి కారుణ్య నియోపక్కల చేపట్టాలని డిమాండ్ చేశారు. 3.0 భాగంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాట కార్యక్రమాల్ని దసలవారీగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 మరియు 2 తేదీలలో జిల్లా కేంద్రాలలో, ఏప్రిల్ 17 మరియు 18 తేదీల్లో రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 28వ తేదీ చలో సెకండ్ నిర్వహిస్తున్నట్టు యూట్యూబ్ నాయకులు తెలియజేశారు.అనంతరం తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో పరిపాలన అధికారి వారికి మేమరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు అవనిగడ్డ పద్మజ, c సురేష్, కే మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్ నాగరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మోహన్, మహిళా జిల్లా కో కన్వీనర్ లక్ష్మి, శాంతి తిరుపతి డివిజన్ మహిళా కన్వీనర్ సౌజన్య, డివిజనల్ కోఆర్డినేటర్ ,నాయకులు పీ వి ఎస్ ఎన్ రాజు, ఖాదర్ బాషా, అద్దంకి మురళి, శశికళ, రాజేంద్ర బాబు, ధనంజయ, లోకేష్ బాబు, చెంచయ్య, శ్రీరాములు, దేవేందర్ రెడ్డి, మోహన్,, హరికుమార్, నారాయణమ్మ, గంగయ్య, వరలక్ష్మి, సురేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మోసం చేసిన లక్ష్మీసుకన్య పై చర్యలు తీసుకోవాలి

- రూ.70 లక్షలు ఎగ్గొట్టేందుకు డ్రామాలు
- అధికారులను, ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టిస్తున్న సుకన్య
- విలేకరుల సమావేశంలో బాధితులు రాజేశ్వరి, ప్రభావతి




మదనపల్లె, మార్చి 24,మనం న్యూస్: తమను నమ్మించి మోసం చేసిన లక్ష్మీసుకన్య మాకు ఇవ్వాల్సిన రూ.70 లక్షలను ఎగ్గొట్టేందుకు డ్రామాలు ఆడుతూ తమపైనే బురద జల్లే కార్యక్రమం చేపడుతూ అధికారులను, ప్రజలను, మీడియా ను తప్పుదోవ పట్టిస్తోందని బాధితులు రాజేశ్వరి, ప్రభావతి లు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ లక్ష్మీసుకన్య తనకు చాలా సన్నిహితంగా ఉండేదని, బంగారు షాపులో జిఎస్టి తరుగు లేకుండా నగలు ఇప్పిస్తానని నమ్మించి తన వద్ద రెండు మూడు పర్యాయాలు చిన్న వస్తువులు కొనిచ్చిందన్నారు. ఆ తర్వాత నా కుమారుడి వివాహానికి అవసరమైన నగలను కొనిస్తానని తన వద్ద రూ. 30 లక్షలు తీసుకొని తీరా వివాహ సమయానికి నగలు లేకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఆ డబ్బులు ఇవ్వకపోగా అంతకుముందే నా భర్త కృష్ణారెడ్డి వేరే వ్యక్తి వద్ద పూచీ పడి రూ.30 లక్షలు చీటీల తీసిచ్చాడని, ఆ డబ్బులను కట్టకుండా ఆపేస్తే నా భర్తే డబ్బులను నెల నెలా చెల్లిస్తున్నాడని తెలిపారు. తమకు రూ.60 లక్షలు ఇవ్వాల్సి ఉండగా వాటికి షూరిటీగా చెక్కు ఇచ్చిందని అయితే తన డబ్బులు ఎగ్గొట్టేందుకు రివర్స్ డ్రామా ఆడుతూ తనకు నేనే రూ. 1.20 కోట్లు ఇవ్వాలని అబద్దాలను ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసిందన్నారు. తాము కూడా తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, సమగ్ర విచారణ జరిపి లక్ష్మీసుకన్య తమకు చేసిన అన్యాయంపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. మరో బాధితురాలు ప్రభావతి మాట్లాడుతూ తనకు రాజేశ్వరి అక్క ద్వారా లక్ష్మీసుకన్య పరిచయమైందని, తక్కువ ధరకు బంగారు కొనిస్తానని రూ. 10 లక్షలు తీసుకొని మోసం చేసిందని ఆరోపించింది. త్వరలోనే మీ డబ్బులు చెల్లిస్తానని డబ్బులు ఇవ్వకుండా కాలం గడుపుతూ ఇప్పుడు రివర్స్ డ్రామా ఆడుతోందని తమకు న్యాయం చేయాలని ప్రభావతి కోరారు. వీరికి మద్దతుగా సిఐటియు కోశాధికారి హరీష్ శర్మ మాట్లాడుతూ లక్ష్మి సుకన్య చీటీలు పేరు చెప్పి ఘరానా మోసానికి తెరలేపిందని చీటీలో 20 మంది సభ్యులు ఉంటారన్న ఇంకిత జ్ఞానాన్ని ఎలా మర్చిపోయిందో తెలపాలన్నారు. చీటీ వేస్తే ఆమెతో పాటు మరో 19 మంది కూడా మోసపోవాలి కదా వారందరినీ ఎందుకు తీసుకురాకుండా ఆమె ఒకటే ఆరోపణలు చేస్తుందో చెప్పాలన్నారు. రాజేశ్వరి సీఐటీయు లో జిల్లా కార్యదర్శి గా ఉంటూ కార్మికవర్గం పక్షాన పోరాటం చేసే మంచి మనిషి అన్నారు. ఆమె డబ్బులను ఎగ్గొట్టి, ఆమె గౌరవానికి భంగం కల్పించి బజారుపాలు చేసేందుకు లక్ష్మి సుకన్య కంకణం కట్టుకుందన్నారు. ఈ విషయం పై అధికారులు, పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధితులకు రూ. 70 లక్షల ఎగ్గొట్టేందుకు డ్రామాలాడుతున్న లక్ష్మీసుకన్య పై తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో సిఐటియు తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, అంగన్వాడి వర్కర్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు విజయ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ

- ప్రజల్లో క్షయ వ్యాధి పట్ల మరింత అవగాహన పెంచాలి
- రానున్న రెండు సంవత్సరాల్లో చిత్తూరు జిల్లాలో TB కేసులను మరింత తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : జిల్లా కలెక్టర్ సుమిత కుమార్




(చిత్తూరు, మార్చి 24,మనం న్యూస్):-రానున్న రెండు సంవత్సరాల్లో చిత్తూరు జిల్లాలో TB కేసులను మరింత తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గాంధీ సర్కిల్ వద్ద జాతీయ క్షయ నిర్మూలన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షయవ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మిషన్ మోడ్ లో సమగ్ర చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం TB నిర్ధారణ సదుపాయాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC), కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం (CHC), జిల్లా ఆసుపత్రిలో TB పరీక్షల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రతి నెల సుమారు 5,000 నుంచి 6,000 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరీక్షలు సులభంగా ఉండి, కేవలం శ్లేష్మం (స్పుటం) నమూనా ఇస్తే 1–2 గంటల్లోనే ఫలితాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 2,500 నుంచి 3,000 వరకు యాక్టివ్ TB కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ రోగులకు ప్రతి నెల సమయానికి మందులు అందజేస్తున్నామని, అలాగే CSR సహకారంతో పోషకాహార కిట్లు కూడా అందిస్తున్నామని చెప్పారు. అయితే ప్రజల్లో ఇంకా అవగాహన తక్కువగా ఉందని, ముఖ్యంగా 60 సంవత్సరాల పైబడిన వారిలో TB గుర్తింపు రేటు తక్కువగా ఉందని, ఈ దిశగా మరింత కృషి అవసరమని పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లాలో TB పరీక్షలను 60,000 నుంచి కనీసం 80,000 వరకు పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అలాగే రోగులకు నిరంతరంగా మందులు అందించడం, ప్రజల్లో అవగాహన పెంచడం, వైద్యులకు శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. గత 3–4 సంవత్సరాలుగా జిల్లాలో TB కేసులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 25 గ్రామపంచాయతీలను TB-ముక్త గ్రామాలుగా ప్రకటించే ప్రక్రియ కొనసాగుతోందని, సంబంధిత సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఆరోగ్య కేంద్రాలకు సర్టిఫికెట్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ ఆరోగ్య కేంద్రం, PHC స్థాయిలో ఈ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై మాట్లాడేటప్పుడు TB గురించిన అవగాహన కూడా కల్పించాలని కోరారు. రెండు వారాలకంటే ఎక్కువ కాలం దగ్గు, జలుబు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సరైన సమయంలో చికిత్స ప్రారంభించి, ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటే TB పూర్తిగా నయం అవుతుందని తెలిపారు.

# ప్రజల ఆశీస్సులే సీఎం చంద్రబాబుకు శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకాబోతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మహిళలు ఆర్థికంగా తమ సొంత కాళ్లపై నిలబడాలి. ప్రజా ప్రభుత్వం పీ4 ద్వారా పేదలను ఆర్థికంగా పైకి తెస్తోంది. కుప్పం నియోకవర్గంలో ప్రతి గ్రామానికి సంక్షేమం అందేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. సింగారపురం గ్రామానికి రూ. 23 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు వేయడం జరిగింది. స్థానికంగా బ్రిడ్జ్ నిర్మాణానికి నా వంతు కృషి చేస్తాను. కుప్పంలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేస్తున్నారు. ఎలీప్ ద్వారా మహిళలు శిక్షణ తీసుకుని పారిశ్రామివేత్తలుగా ఎదగాలని నారా భువనేశ్వరి అన్నారు.

### కుప్పం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేకదృష్టి

కుప్పం మండలం మోట్లచెను గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా మాజీ ఎంపీటీసీ నివాసానికి వెళ్లారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమం అందుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందిరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్నారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ఏపీని కరువు రహిత రాష్ట్రంగా చేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. సంజీవని హెల్త్ క్లీనిక్స్ ద్వారా పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారు.మోట్లచెను పంచాయతీల పరిధిలో 104 స్ట్రీట్ లైట్స్ అమర్చారు. సీఎంఆర్ ఎఫ్ కింద 5గురికి ఆర్థిక సాయం అందింది. జలజీవన్ మిషన్ కింద 100 ఇళ్లకు కుళాయి ద్వార సురక్షిత నీరు అందిస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు.

### పేదల అభ్యున్నతే లక్ష్యం

కూసూరు గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని,ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు విజన్ 2020 అంటే అందరూ ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి పిలుపుతో ఐటీలో మన తెలుగువారు ప్రపంచమంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. మహిళలు తమపై నమ్మకం పెట్టుకుని ముందుకెళ్తే ఏదైనా సాధించగలరు. పిల్లల భవిష్యత్ పై ప్రతి మహిళా ప్రత్యేక దృష్టి పెట్టాలి. కుప్పంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం మండలం పైపాల్యం గ్రామంలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరి గారు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు చిన్నతనం నుంచి వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. నేను చదువుకునేప్పుడు మోరల్ సైన్స్ సబ్జెక్ట్ ఉండేది. ఆ తర్వాత కాలంలో సబ్జెక్ట్ తీసేశారు. ఈ సబ్జెక్ట్ పెట్టాలని మంత్రి లోకేష్ గారిని కోరాను. మా నాన్న గారు పేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత స్థానానికి వచ్చారు. చిన్నతనంలో ఆయన సైకిల్ పై ఇంటింటికి వెళ్లి పాలు అమ్మేవారు. వీధి దీపాల కింద కూర్చుని చదువుకునేవారు. చంద్రబాబు గారు కూడా చిన్నతనంలో కిలోమీటర్లు నడిచి బడికి వెళ్లేవారు. వృత్తిరీత్యా మా నాన్నగారు బిజీగా ఉండటంతో అమ్మే మాతో ఎక్కువ సమయం గడిపేవారు. మాకు విలువల గురించి చెప్పి పెంచారు. పిల్లల ఎదుగుదలలో తల్లి పాత్ర ముఖ్యమైంది. పిల్లలు అదే పనిగా సెల్ ఫోన్లు వాడటం ప్రమాదానికి దారితీస్తోంది. ఒకే ఇంట్లో ఉండి కూడా పిల్లలు తమ కుటుంబసభ్యులకు ఫోన్లో మెసేజ్ చేస్తున్నారు. టెక్నాలజీని అవసరానికే వాడాలి. మా చిన్నతనంలో ఫోన్లు, టీవీలు లేవు కాబట్టే సంతోషంగా ఉండేవారమని అనిపిస్తూ ఉంటుంది. అన్ని మాకే తెలుసు అనే అహంభావం ఎవరికీ ఉండకూడదు. అహంకారం మనల్ని పాతాళానికి నెట్టేస్తుంది. పిల్లలు క్రమశిక్షణగా ఉండి, తల్లిదండ్రులను గౌరవించాలి. రానురాను ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై మనుషుల మధ్య దూరం పెరిగింది. మేము మొదటి నుంచి ఉమ్మడి కుటుంబం వల్లే మేమంతా కలిసి మెలిసి ఉంటున్నామని నారా భువనేశ్వరి తెలిపారు.